Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 207 విశాఖపట్నం, 30 మే 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## తపాలా శాఖలో జీవిత బీమా



**విజయవాడ, (పీఐబీ):** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సదుపాయాన్ని తపాలా శాఖ, టాటా గ్రూప్ సౌజన్యంతో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చిందని విజయవాడ తపాలా శాఖ అధికారి సీనియర్ సూపరిండెంట్ నరసింహ స్వామి తెలిపారు.

520 రూపాయలతో ప్రమాద బీమా చేసుకుని ప్రమాదవశాత్తూ మరణించిన స్థానిక గురజాడ గ్రామ నివాస కుటుంబానికి తపాలా శాఖ అధికారులు 10 లక్షల చెక్కును అందచేశారు.

అంతే కాకుండా 755 రూపాయలతో ప్రమాద బీమా చేసుకుంటే 15 లక్షల ఇన్స్యూరెన్స్, 1 లక్ష హాస్పిటల్ ఖర్చులు, సంవత్సరానికి ఒకసారి ఉచిత హెల్త్ చెకప్, ఉచిత డాక్టర్ టెలి కన్సల్టేషన్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

ఈ ప్రమాద పాలసీ ప్రతీ పోస్టు ఆఫీసులో అందుబాటులో ఉందని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో (మిగతా 2లో)

## బెంగాల్‌లో ఎన్నడూలేనంతగా కమల ప్రభం'జనం'

మధురాపూర్: పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగ నంతగా బీజేపీకి ప్రజల మద్దతు కని పిస్తోందని, ప్రజల ఆదరణ అనూ హ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "మరోసారి మోదీ సర్కార్ వస్తుంది" అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు.

"2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది.



ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళు తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను" అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు.

**చొరబాటుదారులకు సుస్థిర స్థానం కల్పించేందుకే..**

బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలను కుంటోందన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ (మిగతా 2లో)

## జూన్ మొదటి వారంలో ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఈఏపీసెట్ 2024 పరీక్ష ఫలితాలు విడుదల చేసేందుకు ఏపీ ఉన్నత విద్యా మండలి ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. జూన్ మొదటి వారంలో ఫలితాలు వెల్లడి చేయనున్నట్లు సమాచారం. ఈఏపీసెట్ ఫలితాలతో పాటు కౌన్సెలింగ్ తేదీలను కూడా ఒకే సారి ప్రకటించనున్నారు. ఫలితాల ప్రకటన అనంతరం పరీక్ష రాసిన విద్యార్థులు ఏపీ ఈఏపీసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు.

కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో మే 16 నుంచి 23 వరకు ఏపీ ఈఏపీసెట్ 2024 ప్రవేశ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీ, రెస్పాన్స్ షీట్లను ఇప్పటికే వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచారు. ఈఏపీసెట్ పరీక్షలకు అన్ని విభాగాలకు కలిపి మొత్తం 3,62,851 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 3,39,139 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అంటే మొత్తం 93.47 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారన్నమాట. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 2,74,213 మందికి గాను 2,58,373 (94.22%) మంది హాజరవగా, బైపీసీ స్ట్రీమ్‌కు 88,638 మంది దరఖాస్తు చేయగా, వారిలో 80,766 (91.12%) మంది పరీక్ష రాశారు. ఇక ఈఏపీసెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇవ్వనున్నట్లు ఇప్పటికే ఉన్నత విద్యా మండలి స్పష్టం చేసింది. ఫలితాల ప్రటకన అనంతరం ఏపీ ఈఏపీసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు.

**జూన్ 3 నుంచి తెలంగాణ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు**

తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఆయా తేదీలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇతర పూర్తి వివరాలకు 89199 74862 సంప్రదించాలని అధికారులు సూచించారు.

## పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బందిపై వచ్చే ఫిర్యాదులపై విచారణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీస్ శాఖలోని కానిస్టేబుల్ స్థాయి నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి వరకు వచ్చే ఫిర్యాదులపై విచారణ చేపడుతుందని జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికారి సంస్థ గుంటూరు, చైర్మన్ రిటైర్డ్ జడ్జి నిరంజన్ తెలిపారు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ (పరిపాలన & విధానం) అథారిటీల ఏర్పాటు పనిచేయడం గురించి గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల అధికార పరిధిగా కాజా గ్రామం లోని లాస్య రెసిడెన్సి 2 లో 106 అండ్ 107 ప్లాట్ నెంబర్లలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అథారిటీ చైర్మన్ నిరంజన్ తెలిపారు చైర్మన్‌తో సహా ముగ్గురు సభ్యులు ఉంటారని అన్నారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారి పై పై వచ్చే ఫిర్యాదులను జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ విచారణ చేపడుతుందని ఆ సంస్థ చైర్మన్, రిటైర్డ్ జడ్జి నిరంజన్ తెలిపారు. మంగళవారం కాజా లోని లాస్య రెసిడెన్సి ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిరంజన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిస్టిక్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీస్ (పరిపాలన & విధానం) అథారిటీల ఏర్పాటు పనిచేయడం జరిగింది. ఇందులో భాగంగా గుంటూరు ప్రధాన కేంద్రంగా గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల, అధికార పరిధిగా కాజా గ్రామంలోని లాస్య రెసిడెన్సి 2 లో 106 అండ్ 107 ప్లాట్ నెంబర్లలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అథారిటీ చైర్మన్ నిరంజన్ తెలిపారు చైర్మన్ తో సహా ముగ్గురు సభ్యులు ఉంటారని అన్నారు.ముఖ్యంగా పోలీస్ కస్టడీలో జరిగే మరణాలు, అత్యాచారాలు అదేవిధంగా పోలీస్ కస్టడీలో తీవ్రమైన గాయాలు, పోలీసులచే బలవంతపు వసూళ్లు, పోలీసులచే ఇండ్లు భూ ఆక్రమణలు, పోలీస్ అధికారులు వారి అధికారాన్ని దుర్వినియోగం పరచటం లాంటి పై ప్రాధికార సంస్థ (మిగతా 2లో)

## శంషాబాద్ విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం అమెరికా వెళ్లిన చంద్రబాబు దాదాపు పది రోజుల పాటు అక్కడే గడిపారు. చంద్రబాబు రాక నేపథ్యంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఘనంగా స్వాగతం పలికారు.

కాగా, విశ్రాంతి కోసం ఈనెల 19న చంద్రబాబు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇక కౌటింగ్ సమయం దగ్గర పడుతుడంటంతో వీదేశీ పర్యటనలో ఉన్న నేతలు స్వదేశానికి (మిగతా 2లో)




## నేడు తిరుమలకు అమిత్ షా

లోక్ సభ ఎన్నికల సంగ్రామం చివరి అంకానికి చేరుకుంది.. జూన్ 1న ఏడో దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ క్రమంలో అగ్రనేతలందరూ చివరి దశ ప్రచారంలో హైస్పీడుతో దూసుకెళు తున్నారు. మే30న గురువారం సాయంత్రంతో చివరి దశ ఎన్నికల ప్రచారం ముగియనుంది. దీంతో



మూడోసారి అధికారమే లక్ష్యంగా బీజేపీ అగ్రనేతలు ఓ వైపు ప్రధాని నరేంద్రమోదీ మరోవైపు అమిత్ షా వ్యూహాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలోనే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సడెన్‌గా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో పర్యటించనున్నారు.

దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం ముగిశాక అమిత్ షా తిరుమల శ్రీవారి దర్శనానికి రానున్నారు. అమిత్ షా గురువారం రాత్రి 7:30కు తిరుమల వకుళమాత గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు (మిగతా 2లో)

## యమునా నదీ తీరంలో స్వాత్మానందస్వామి పర్యటన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యమునా నది ప్రాజెక్ట్ నోడల్ ఆఫీసర్ శ్రీ పరాగ్ ధకాటేతో కలిసి యమునా నదీ తీరాన్ని పరిశీలించారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం వారి అభ్యర్థన మేరకు యమునా నదీ తీర ప్రాంత అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు అందించారు. గంగా నది ఒడ్డున ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్న విధంగానే యమునా నది ఒడ్డున కూడా (మిగతా 2లో)



# భరించలేని మెడ నొప్పా?



శరీరం ఎముకలు మరియు కండరాలతో రూపొందించబడింది. ఈ ఎముకలు మరియు కండరాలు మానవ శరీరం యొక్క కదలికకు బాధ్యత వహిస్తాయి. మన శరీరంలోని ఎముకలు వివిధ రకాల ఉక్కు కంటే బలంగా ఉన్నాయని మీకు తెలుసా?

మనిషి శరీరంలో 206 ఎముకలు ఉంటాయని అందరికీ తెలిసిందే. కానీ కండరాల ఖచ్చితమైన సంఖ్య ఎంత అనేది మనకు తెలియదు. శరీరంలో కండరాల పాత్ర చాలా ముఖ్యమైనది. మన చేతులు, కాళ్లు, మెడ మొదలైనవి ఆటోమేటిక్‌గా పనిచేయడానికి ఇవి చాలా ముఖ్యమైనవి. కండరాలు ప్రొటీన్‌తో తయారవుతాయి.

దురదృష్టవశాత్తు ఈ కండరాలు వయస్సు మరియు ఒత్తిడితో బలహీనపడతాయి. దీంతో రోజువారీ పనులు చేయడం కష్టంగా మారింది. సాధారణంగా ఈ మేరకు ఒత్తిడికి గురయ్యే కండరాలు చేతులు, కాళ్లు, తొడలు, ఎగువ వీపు, మెడ మొదలైనవి.

మెడ కండరాలు ముఖ్యంగా ప్రభావితమవుతాయి. రోజంతా, మన మెడ ప్రాంతం మాత్రమే ఎక్కువ మేరకు కుంచించుకుపోయే మరియు విస్తరించే ధోరణిని కలిగి ఉంటుంది. మెడ శరీరం యొక్క బలమైన భాగం. మెడ 7 చిన్న డిస్కులతో రూపొందించబడింది. ఈ డిస్కుల మధ్య ఒక ద్రవం వ్యాపిస్తుంది.

మెడలో కండరాలు చాలా ముఖ్యమైనవి. వీటితోనే మనం తిరగబడి తలవంచుకోవచ్చు. ఈ కండరాలు తలను పైకి పట్టుకోవడమే కాకుండా, మెదడుకు రక్త ప్రసరణ మరియు శ్వాసక్రియకు కూడా సహాయపడతాయి. కాబట్టి మెడ కండరాలు దృఢంగా, ఒత్తిడికి గురికాకుండా ఉంచుకోవడం మంచిది.

కొన్ని ప్రమాదాలు, గాయాలు లేదా ఒత్తిడి కూడా మెడ కండరాలను వక్రీకరించవచ్చు. వృద్ధాప్యం కూడా మెడ కండరాలలో నొప్పిని కలిగిస్తుంది. ఇవి దీర్ఘకాలిక నొప్పిగా కూడా మారవచ్చు. మెడ కండరాలలో ఇటువంటి దీర్ఘకాలిక నొప్పిని "సర్వికల్ స్పాండిలోసిస్" అంటారు.

సర్వైకల్ స్పాండిలోసిస్ అనేది వృద్ధాప్యం లేదా దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా మెడ కండరాలకు గాయం. ఈ వ్యాధికి మరికొన్ని కారణాలు ఉన్నప్పటికీ, ఈ రెండూ చాలా ముఖ్యమైనవి. అధిక బరువు, క్రమరహిత జీవనశైలి, వెన్నెముకకు మునుపటి గాయం మొదలైనవి సర్వైకల్ స్పాండిలోసిస్ అభివృద్ధికి కారణమవుతాయి.

కొందరికి ఇది సంప్రదాయంగా ఉండవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత, మెడ కండరాలు తమ పాత బలాన్ని తిరిగి పొందలేవు. మాత్రలు దాని నొప్పిని మాత్రమే తగ్గించగలవు లేదా నియంత్రించగలవు. కాబట్టి, ఈ వ్యాధి రాకుండా నిరోధించడానికి మనం కృషి చేయాలి.

**బరువు తగ్గడం** : సెర్వికల్ స్పాండిలోసిస్‌ను అరికట్టేందుకు బరువు తగ్గడం మంచి పరిష్కారం. బరువు తగ్గినప్పుడు, మెడ ప్రాంతంలో ఒత్తిడి తగ్గుతుంది. ఇది ప్రాంతం గాయపడకుండా నిరోధిస్తుంది.

**సమతుల్య ఆహారం తీసుకోవడం:** పండ్లు మరియు కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా సర్వైకల్ స్పాండిలోసిస్‌ను నివారించవచ్చు. క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్ డి తదితరాలను ఆహారంలో ఎక్కువగా చేర్చుకోవడం వల్ల ఎముకలు, కండరాలు దృఢంగా మారడంతో పాటు శరీరం చురుగ్గా ఉంటుంది. సలాడ్ లేదా ఉడికించిన కూరగాయలను రోజూ తీసుకోవడం వల్ల సర్వైకల్ స్పాండిలోసిస్ నివారించవచ్చు.

**వ్యాయామం:** మెడనొప్పి ఉన్నపుడు వేడి నీళ్లతో లేదా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే తగ్గుముఖం పడుతుంది. మెడ ప్రాంతంలో వేడి మరియు చల్లని నీటి మధ్య ప్రత్యామ్నాయంగా వ్యాయామం చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది మెడ ప్రాంతంలోని కండరాలకు విశ్రాంతినిస్తుంది. మెడ వాపు లేదా ఎరుపుగా కనిపించినప్పుడు కూడా దీనిని ప్రయత్నించవచ్చు. వ్యాయామం చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది.

**ఎప్సోమ్ ఉప్పుతో స్నానం** : ఎప్సమ్ సాల్ట్‌లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలోని pH స్థాయిని నియంత్రిస్తుంది. బలహీనమైన కండరాలలో వాపు మరియు అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్సమ్ సాల్ట్ వాటర్ తో స్నానం చేయడం వల్ల సర్వైకల్ స్పాండిలోసిస్ రాకుండా ఉంటుంది.

**వెల్లుల్లి** : వెల్లుల్లిలో సహజసిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. కాబట్టి మెడ కండరాలలో మంట తగ్గడానికి వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇది సహజ నివారణ. వెల్లుల్లి నూనెను మెడ భాగంలో అప్లై చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

వెల్లుల్లి నూనెను వేడి చేసి మెడ భాగంలో రాస్తే నొప్పి తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయం 2-3 వెల్లుల్లి రెబ్బలను నమలండి మరియు 1 చెంచా తేనెను త్రాగండి. వెల్లుల్లి నూనెతో కొబ్బరి నూనెను కలిపి వేడి చేసి మెడ మరియు భుజం కండరాలకు అప్లై చేయవచ్చు.

**అల్లం** : అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇది మెడ ప్రాంతంలో రక్త ప్రసరణను పెంచుతుంది మరియు నొప్పిని తగ్గిస్తుంది. 1 అల్లం ముక్కను వేడినీళ్లలో వేసి బాగా మరిగిన తర్వాత బయటకు తీసి తాగితే మెడ నొప్పి తగ్గుతుంది.

# 3 వారాల్లోపు బట్టతలపై జుట్టు పెరగాలంటే కొత్తిమీరను మీ జుట్టుకు ఇలా వాడండి



ఈ మధ్య కాలం జుట్టు రాలే సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం వల్ల మనకు ఒకవైపు మానసిక క్షోభ, మరోవైపు శారీరక వైకల్యం, ఇలా అన్ని వైపుల నుంచి నొప్పి వస్తుంది. చాలా కంపెనీలు దీన్ని చాలా పెద్ద ఎత్తున వ్యాపారంగా మార్చుకున్నాయి. బట్టతలకి మందు, జుట్టు రాలడానికి మందు, తెల్లజుట్టుకి మందు ఇలా రకరకాల మందులు చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.

ఇంతటి దారుణమైన సమస్య నుంచి బయటపడేందుకు మార్గం లేదా అని ప్రశ్నిస్తే మన పూర్వీకుల దగ్గర ఒక మార్గం ఉందనే సమాధానం వస్తుంది. కొత్తిమీర ఆకులతో పోయిన జుట్టును తిరిగి పొందవచ్చని ప్రస్తుత అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. ఇది ఎలా సాధ్యమో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

**కొత్తిమీర నూనె!**

కొత్తిమీరను రుచి మరియు జీర్ణక్రియ కోసం మనం వంటలో చేర్చే ప్రధాన పదార్థం. ఈ కొత్తిమీరలో రకరకాల పోషకాలు ఉంటాయి. కొత్తిమీర జుట్టు ఆరోగ్యానికి అలాగే శారీరక ఆరోగ్యానికి ఎలా సహాయపడుతుంది.

**కొత్తిమీర నూనె తయారీకి కావల్సినవి:** కొత్తిమీర నూనె కూడా జుట్టు రాలడానికి గొప్ప మందు. దీని తయారీకి కావలసిన పదార్థాలు:

కొత్తిమీర 1 గుప్పెడు, ఆలివ్ నూనె 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరి నూనె 2 టేబుల్ స్పూన్లు.

**తయారు చేయు విధానం:** ముందుగా కొత్తిమీరను రుబ్బుకోవాలి. ఆ తర్వాత దాని రసాన్ని మాత్రమే విడిగా తీసుకుని అందులో కొబ్బరినూనె, ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి.

ఈ మిశ్రమాన్ని జుట్టు మూలాలపై అప్లై చేసి 1 గంట పాటు అలాగే ఉంచండి. ఆ తర్వాత మీరు తల స్నానం చేయవచ్చు. ఇలా వారానికి ఒకసారి చేస్తే బట్టతల మీద జుట్టు తిరిగి పెరుగుతుంది.

**కొత్తిమీర రెమెడీ**

కొత్తిమీర రెమెడీ ఈరోజో, నిన్నో రాలేదు. శతాబ్దాలుగా, మన పూర్వీకులు బట్టతలపై జుట్టు పెరగడానికి ఈ పద్ధతిని ఉపయోగించారు. దీన్ని తయారుచేయడానికి అవసరం అయినవి.

కొత్తిమీర 1 గుప్పెడు, అర కప్పు నీరు.

**తయారుచేయు విధానం:** ముందుగా కొత్తిమీరను బాగా రుబ్బుకోవాలి. తర్వాత వీటికి కొంచెం నీళ్లు పోసి మళ్లీ కలపాలి. తర్వాత దీన్ని జుట్టు మూలాలకు అప్లై చేసి 20 నిమిషాల తర్వాత తల స్నానం చేయాలి.

**4 నుంచి 6 వారాలు:**

అవసరమైతే మీరు కొంచెం కండీషనర్ లేదా షాంపూని ఉపయోగించవచ్చు. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే బట్టతల ఉన్న ప్రదేశంలో జుట్టు పెరుగుతుంది. మీ పూర్తి జుట్టు పెరుగుదలకు 4 నుండి 6 వారాలు పట్టవచ్చు.

**కొత్తిమీర విత్తనాలు (ధనియాలు)** : 3 చెంచాల కొత్తిమీర గింజల(ధనియాల)ను తీసుకుని మెత్తగా నూరి పొడి చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని కొబ్బరినూనెలో కలిపి తలకు రాసుకుంటే జుట్టు రాలిన చోట తిరిగి వెంట్రుకలు పెరుగుతాయి. జుట్టు రాలడాన్ని కూడా అరికడుతుంది.

**కొత్తిమీర నీరు:** నీటిని మరిగించి, అందులో కొత్తిమీర వేసి 15 నిమిషాలు ఉడకనివ్వండి. ఆ తర్వాత ఈ నీటిని ఫిల్టర్ చేసి చల్లార్చాలి.

తర్వాత జుట్టు మూలాలకు అప్లై చేసి మసాజ్ చేయండి. ఇలా రెగ్యులర్‌గా చేస్తుంటే జుట్టు వేగంగా పెరుగుతుంది.

# తేనె, దాల్చిన చెక్కను కలిపి తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అయితే సరిలేని జీవనశైలి, ఆహారపు అలవాట్లతో మనమే చేతులారా ఆరోగ్యాన్ని పాడుచేసు కుంటున్నాం, ఆ తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నాం. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇందుకోసం నిత్యం తాజా కూరగాయలు, పండ్లు తీసుకుంటే సరిపోతుంది. అలాగే వంట గదిలోనే ఉండే సుగంధ ద్రవ్యాలను సరిగ్గా ఉపయోగించు కుంటే హాస్పిటల్ అవసరం కాదుగా టాబ్లెట్ అవసరం కూడా ఉండదు. ఆరోగ్యాన్ని కాపాడే అలాంటి సుగంధ ద్రవ్యాల్లో దాల్చిన చెక్క కూడా ఒకటి. దాల్చిన చెక్క ఆరోగ్యాన్ని కాపాడడంలో మెరుగ్గా పనిచేస్తుంది. నిత్యం దీన్ని తేనెలో కలుపుకుని తీసుకుంటే ఆరోగ్యం స్థిరంగా ఉండడంతో పాటు సమస్యలు దూరం అవుతాయి.

**దాల్చిన చెక్క-తేనె యొక్క ప్రయోజనాలు:**

1. దాల్చిన చెక్క, తేనె రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందున ఇవి ఫ్రీరాడికల్స్ దెబ్బ తినకుండా క్యాన్సర్ నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

2. దాల్చిన చెక్కలోని ఫైబర్ ఉన్నందున ఈ మిశ్రమం రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. షుగర్ లెవెల్స్‌ను తగ్గించడంలో తేనె కీలకంగా పని చేస్తుందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

3. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండెకు మేలు చేసే మంచి కొలెస్ట్రాల్‌ను పెంచగలిగే సామర్థ్యం కూడా దాల్చిన చెక్క, తేనే మిశ్రమానికి ఉంది. అంటే ఈ మిశ్రమం ద్వారా గుండె జబ్బులను దూరం చేసుకోవచ్చు.

4. తేనె, దాల్చిన చెక్కను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి కడుపు నొప్పి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు దూరం అవుతాయి.

5. తేనె, దాల్చిన చెక్క మిశ్రమం మొటిమలను తగ్గించేందుకు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందు కోసం దాల్చిన చెక్కపొడి, మూడు టేబుల్ స్పూన్ల తేనె మిశ్రమాన్ని మొటిమలపై అప్లై చేసి 15 నిముషాల తర్వాత కడిగితే చాలు.

6. తేనె, దాల్చిన చెక్క మిశ్రమాన్ని ప్రతి రోజూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరంలోని వైరస్, బ్యాక్టీరియా నశించడమే కాక సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది.

7. తేనె, దాల్చిన చెక్క మిశ్రమం ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. ఒక టీ స్పూన్ తేనె, అంతే మోతాదులో దాల్చిన చెక్క పొడిని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగితే చాలు.

# కొబ్బరి నీటితో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



కొబ్బరికాయ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసా.. దాని నీరు ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుంది. కొబ్బరి నీరు ఆరోగ్యానికి నిధి, దీని వినియోగం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలో, బరువు తగ్గించడంలో, చర్మ ఛాయను మెరుగుపరచడంలో, మధుమేహం వంటి వ్యాధులను నియంత్రించడంలో చాలా ప్రభావవంతమైనదని రుజువు చేస్తుంది. కొబ్బరి నీరు పోషకాల పవర్‌హౌస్, ఎలక్ట్రోలైట్స్, లారిక్ యాసిడ్, పొటాషియం, మెగ్నీషియం, జింక్‌లో సమృద్ధిగా ఉంటుంది.

జీవనశైలి నిపుణులు అందించిన సమాచారం ప్రకారం, కొబ్బరి నీరు మొత్తం శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. 100 గ్రాముల కొబ్బరి నీళ్లలో 19 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇది కొన్ని అమైనో ఆమ్లాలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది. ఇందులో 95 శాతం నీరు, 1 గ్రాము కంటే తక్కువ కొవ్వు ఉంటుంది.

**గుండె జబ్బులను నివారిస్తుంది**

కొబ్బరిలో ఫ్యాట్ ఉంటుంది కానీ దాని నీరు కొవ్వు రహితంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. హృద్రోగులు కూడా కొబ్బరి నీళ్లను సేవించాలి, గుండె ఆరోగ్యం ఆరోగ్యంగా ఉంటుంది.

కొబ్బరి నీళ్లలో 95 శాతం నీరు ఉంటుంది. కొలెస్ట్రాల్ ఉండదు. కొబ్బరి నీళ్లలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించే పొటాషియం పుష్కలంగా ఉంటుంది.

**డీహైడ్రేషన్‌ను నియంత్రిస్తుంది**

కొబ్బరి నీళ్లను రోజూ తీసుకోవడం వల్ల శరీరంలోని పోషకాల లోపాన్ని తీర్చి, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. వేసవిలో శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లోపాన్ని భర్తీ చేస్తుంది.

**కిడ్నీలో రాళ్లను నివారిస్తుంది**

కిడ్నీలో రాళ్లు రాకుండా ఉండేందుకు కొబ్బరి నీళ్లను తీసుకోవడం చాలా ఉపయోగపడుతుంది. కొబ్బరి నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచి కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఒక కప్పు కొబ్బరి నీళ్లలో 600 mg పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మూత్రపిండాల్లో రాళ్లను నయం చేస్తుంది.

**కొబ్బరి నీరు జుట్టుకు పోషణనిస్తుంది**

యాంటీ ఆక్సిడెంట్లు, లారిక్ యాసిడ్, బి విటమిన్లు, మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల కొబ్బరి నీరు జుట్టుకు పోషణనిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల స్కాల్ప్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. చుండ్రు నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**అలాగే మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది**

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. డయాబెటిక్ పేషెంట్ కొబ్బరి నీళ్లను తీసుకుంటే, శరీరం హైడ్రేట్ గా ఉంటుంది. శరీరంలోని పోషకాల లోపం కూడా తీరుతుంది.

**ఊబకాయాన్ని నియంత్రిస్తుంది..** కొబ్బరినీళ్లు తీసుకోవడం వల్ల ఊబకాయం అదుపులో ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల చాలా సేపు కడుపు నిండుగా ఉండి ఆకలి అదుపులో ఉంటుంది. ఈ నీటి వినియోగం బరువు తగ్గడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# ఏ రంగు ఆహారం ఏ అవయవానికి ఆరోగ్యం?



శరీరంలోని ప్రతి అవయవానికి ప్రత్యేకించి రంగులతో కూడిన ఆహారం ఉంటుందని నిపుణులు చెబుతారు. వివిధ రంగుల ఆహారాలు శరీరంలోని వివిధ భాగాలకు ఎలా మేలు చేస్తాయో తెలుసుకుందాము. పుచ్చకాయ, జామ, టమోటా, స్ట్రాబెర్రీ, బీట్‌రూట్ వంటి ఎరుపు రంగు పండ్లు గుండెను కాపాడుకోవడానికి మేలు చేస్తాయి.

ఆకు కూరలు, గ్రీన్ యాపిల్స్ మొదలైన ఆకుపచ్చని పండ్లు, కూరగాయలు కాలేయాన్ని రక్షిస్తాయి.

ద్రాక్ష, ఉల్లిపాయలు, ఊదా క్యాబేజీ, వంకాయ వంటి ఊదా రంగు కలిగినవి తింటే మెదడు ఆరోగ్యంగా వుంటుంది. ఎండు ద్రాక్ష, బ్లాక్ ఆలివ్ మొదలైన నలుపు రంగు ఆహారం మూత్ర పిండాలకు మేలు చేస్తాయి.

బంగాళదుంప, వెల్లుల్లి, తెల్ల పుట్టగొడుగు మొదలైన తెలుపు రంగు కలవి ఊపిరితిత్తులకు మేలు చేస్తాయి. నారింజ, మామిడి, కుంకుమ పువ్వు మొదలైనవి ఆరోగ్యానికి దోహదపడతాయి.

# ఎట్టి పరిస్థితుల్లో ఈ ఆహారాలను పరిగడుపున తినకండి



భోజనం మనం బ్రతకటానికి మరియు మన ఆరోగ్యానికి ఎంత అవసరమో అందరికి తెలిసిందే. ప్రతి ఆహార పదార్థాన్ని తినడానికి సరైన సమయం ఉంటుంది. అలాగే కొన్ని ఆహారాలను ఖాళీ కడుపు తో తినకూడదు అని ఆహార నిపుణులు సలహా ఇస్తున్నారు.

వీటిల్లో అసిడిక్ ఆహారాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల పొట్ట మరియు ప్రేగులపై చెడు ప్రభావం పడుతుంది. అంతేకాకుండా వీటి వలన ఇన్ఫెక్షన్ కూడా కలిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఏ ఆహారాలు తినాలో, తినకూడదో ఇపుడు తెలుసుకుందాం.

**ఖాళీ కడుపుతో తినే ఆహార పదార్థాలు:**

**గుడ్డు** : గుడ్లు ప్రొటీన్ పుష్కలంగా కలిగి ఉంటాయి. కావున వీటిని అల్పాహారంగా తీసుకోవాచ్చు. ఉదయాన్నే గుడ్డు తినడం వల్ల రోజంతా కడుపు నిండుగా ఉంటుంది మరియు శరీరానికి శక్తి కూడా లభిస్తుంది.

**బొప్పాయి పండు:** బొప్పాయి పండు ఒక గొప్ప సూపర్ ఫుడ్ అనటంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి సీజన్‌లో లభించే బొప్పాయిని మీ అల్పాహారంలో తీసుకోవచ్చు. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె జబ్బులను కూడా నిరోధిస్తుంది.

**నానబెట్టిన బాదం:** ఉదయం లేవగానే ముందుగా ఖాళీ కడుపుతో 4 నానబెట్టిన బాదాంలను తినాలి. దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ఫైబర్, ఒమేగా-3 మరియు ఒమేగా-6 యాసిడ్‌లు పుష్కలంగా ఉండే బాదంపప్పును రాత్రిపూట నానబెట్టి మరుసటి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాలి. ఇలా నానబెట్టిన బత్తిన బాదం యొక్క పై తొక్కను తీసిన తర్వాత మాత్రమే తినాలని గుర్తుంచుకోవాలి.

**ఓట్స్** : ఓట్ మీల్ ఒక మంచి అల్పాహారం. ఇందులో పోషకాలు అధికంగా ఉంటాయి మరియు కెలోరీలు తక్కువగా ఉంటాయి. ఇది శరీర బరువును నియంత్రించడంలో కూడా సహాయ పడుతుంది.

**ఖాళీ కడుపు తో తినకూడని ఆహార పదార్థాలు**

**టమాట** : పచ్చి టమాటలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పచ్చి టమాటలను ఖాళీ కడుపుతో తినడం హానికరం. టొమాటోలోని అసిడిక్ గుణాలు పొట్టలో ఉండే జీర్ణాశయ ఆమ్లాలతో (గ్యాస్ట్రోఇంటెస్టినల్ యాసిడ్) చర్య జరిపి, పొత్తికడుపులో నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను కలిగించే జెల్‌ను ఏర్పరుస్తుంది. కావున ఉదయాన్నే ఖాళీ కడుపుతో టమాటలను తినకూడదు.

**పెరుగు** : పెరుగు వల్ల ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ, ఖాళీ కడుపుతో పెరుగుని తినకూడదు. పెరుగులో లాక్టిక్ ఆసిడ్ ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో పెరుగు తింటే అసాధారణ చర్యలు ఏర్పడి అనారోగ్యానికి గురిచేస్తుంది.

**సోడా** : సోడాలో అధిక నాణ్యత కలిగిన కార్బోనేట్ ఆసిడ్ ఉంటుంది. ఈ కార్బోనేట్ ఆసిడ్ పొట్టలో ఉండే ఆసిడ్ తో కలిస్తే కడుపు నొప్పి వంటి సమస్యలు ప్రారంభం అవుతాయి. కావున ఉదయాన్నే అల్పాహారంగా తీసుకోకూడదు.

# కనుల పండుగగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈ బోనంగి ఫార్మాసిటీ కాలనీ కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా జరిగాయి. కండపల్లి రాజేశ్వర వరప్రసాద ఆచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణాచార్యులు వారి ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాలంకరణ చేశారు. ఉదయం నుంచి అభిషేకం, రుత్విక్ వరుణ్, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్టాపన, నీరాజనం, నవగ్రహారాధన, గరుడ హెూమం, ధ్వజారోహణ అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉచిత ప్రసాద వితరణ చేపట్టారు. దాత కె.హేమలత స్వామివారికి వెండి ఉద్ధరిణిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొర్లి కనకారావు, సిహెచ్. సత్యనారాయణ, అట్ట సన్యాసి అప్పారావు, ఆర్.వి.నారాయణ, లాలం అప్పలనాయుడు, ధనరాజ్, లోవ రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రంలో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. బుధవారం ఉదయం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజా మన్నే, భక్తులు పాల్గొన్నారు.

# జూన్ 1న రామనారాయణంలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 1వ తేదీ ఉదయం 6 గంటలకు అభయాంజనేయ స్వామి వారికి పంచామృత స్నపన, ఉదయం 8 గంటలకు లక్ష తమలపాకులు, కనకాంబరాలతో, మరియు సింధూరంతో సాముహిక సహస్రనామార్చనలు జరుగుతాయని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు. ఒకటో తేదీ రాత్రి 7 గంటలకు 60 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి మహాహారతి కార్యక్రమము, లేజర్ షొస్ ఉంటాయని, భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జూన్ 5న గ్రీన్ క్లబ్, అనకాపల్లి ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రీన్ క్లబ్, అనకాపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్టు క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ తెలిపారు. శ్రీ గౌరీ గ్రంథాలయం సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. కిడ్స్ జూనియర్స్ సీనియర్స్ మూడు విభాగాలుగా విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు పర్యావరణ పరిరక్షణ అంశంపై ఈ చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నమన్నారు. అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఐదో తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవలసిందిగా శ్రీధర్ కోరారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-16-2024, తేది. 21.05.2024
పని పేరు: డివిజనల్ ఇంజనీరు (DEN)/HQ/ వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/ వర్క్స్/హెడ్ క్వార్టర్ సెక్టార్ నందు సివిల్ పనులు కొరకు 30.06.2025 కాలం ముగిసే వరకు జోనల్ కాంట్రాక్టు.
సుమారు పని విలువ: ₹ 90,00,000.04, బయానా: ₹ 1,80,000/-

(2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-17-2024, తేది. 21.05.2024
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/ వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/ వర్క్స్/వాటర్ సప్లయి ఈస్ట్ & వెస్ట్ సెక్టార్ నందు సివిల్ పనులు కొరకు 30.06.2025 కాలం ముగిసే వరకు జోనల్ కాంట్రాక్టు.
సుమారు పని విలువ: ₹ 1,28,00,000.10, బయానా: ₹ 2,14,000/-

(3) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-18-2024, తేది. 21.05.2024
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ADEN)/ ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/ వర్క్స్/MPM సెక్టార్ నందు సివిల్ పనులు కొరకు 30.06.2025 కాలం ముగిసే వరకు జోనల్ కాంట్రాక్టు.
సుమారు పని విలువ: ₹ 1,11,99,999.82, బయానా: ₹ 2,06,000/-

(4) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-19-2024, తేది. 21.05.2024
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ADEN)/ ఎస్టేట్/వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/వర్క్స్/వడ్లపూడి సెక్టార్ నందు సివిల్ పనులు కొరకు 30.06.2025 కాలం ముగిసే వరకు జోనల్ కాంట్రాక్టు.
సుమారు పని విలువ: ₹ 72,00,000.15, బయానా: ₹ 1,44,000/-

పని పూర్తి చేయు కాలం: (అన్ని టెండర్లకు) 12 (పన్నెండు) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (అన్ని టెండర్లకు) 13.06.2024న 1500 గంటలు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి15 (పదిహేను)రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-159/P/24-25


# అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు.

సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్, జాయింట్ కలెక్టర్, పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడిలో ఆర్వోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్, జేసీ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్, ఇతర ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ తుది అంకానికి చేరుకుందని, జూన్ 4న జేఎన్టీయూలో నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రతి అంశంపైన ఆర్వోలు, ఏఆర్వోలు సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్లను సమన్వయం చేసుకుంటూ ఆర్డీవోలు, ఏఆర్వోలు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. తొలుత జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 నాటికి కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు, ఏజేంట్లుగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఓటర్ల నిజమైన ఎంపిక సరైన ఓట్ల లెక్కింపులోనే వ్యక్తమవుతుందని, రౌండ్ల వారిగా వెల్లడించే ఫలితాలు ఖరారు విషయంలో ఆర్వోలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మాక్ పోల్ డేటా వివరాలు సరిచూసుకోవాలన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తరచుగా ఎదురయ్యే వివిధ సంఘటనలను ఏ విధంగా పరిష్కరించాలో జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా॥ డి.తిప్పే నాయక్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరకులో రైలా యూత్ లీడర్షిప్ సమ్మర్ క్యాంపు





**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఇంటరాక్ట్ క్లబ్ ఆఫ్ వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (ఐసి ఆఫ్ విసిసి) రోటరీ క్లబ్ విశాఖపట్నం మరియు ఇతర రోటరీ క్లబ్బులు, వ్యక్తులు సంస్థల సహకారంతో రోటరీ యూత్ లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం (రైలా) సమ్మర్ క్యాంప్ ను అరకువ్యాలీ లో ఈ నెల 24 నుంచి 27 వరకు నిర్వహించింది. విశాఖపట్నం జిల్లా మొత్తం 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్యాంపు శారదానికేతన్ స్కూల్ వేదిక అయింది. ఈ నాలుగు రోజుల్లో మొదటి రోజు విశాఖపట్నం నుంచి బయలుదేరి బొర్రా గుహల వద్ద దిగి వాటిని సందర్శించిన అనంతరం స్కూలుకు చేరడం జరిగింది. మొదటిసారి బొర్రా గుహలను చూసిన విద్యార్థులు ఆ అద్భుతాన్ని చూసి ఆశ్చర్య పడుతూ ప్రకృతి తనలో అనేకమైన రహస్యాలను దాచి వుంచుకుంటుందని ఆ పురాతన గృహ ను చూసి అనుకున్నారు.

రెండవ రోజు విద్యార్థులు చదువులో, ఆలోచనలో, ఆచరణలో ఏ విధంగా ఆలోచించాలి, మంచి ఏది చెడు?, ఏది ఎందుకు ఎలా వస్తుంది? అనే అంశాలను తెలియజేస్తూ శాస్త్రీ ఆలోచన అంశాన్ని బోధించడం జరిగింది. అనంతరం స్వాంత్రోద్యమం యొక్క ప్రాముఖ్యత, దానిలో విద్యార్థుల పాత్ర, నాయకత్వం వహించిన విద్యార్థుల జీవిత చరిత్రలు దాని నుంచి నేటి తరం నేర్చుకోవాల్సిన అంశాలను వివరించారు. సినిమా జీవితం, నిజ జీవితం ఏ విధంగా ఉంటుందో సినిమా నుంచి మంచిని ఏ విధంగా తీసుకోవాలి ఏ విధంగా పొందాలి, అసభ్యకర అలవాట్లు సినిమా నుంచి తీసుకోకూడదు, సమాజం కోసం చేసిన సినిమాలు వాటి పై చర్చ జరిగింది. వచ్చిన విద్యార్థులను 10 బృందాలుగా చేసి ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, నిరుద్యోగం, త్రాగుడు మత్తు, సోషల్ మీడియా, పర్యావరణ విధ్వంసం, డిగ్నిటీ ఆఫ్ లేబర్ సమస్యల పై స్కిట్ వేశారు. రాత్రి గిరిజన మహిళలు విద్యార్థులందరికీ నృత్యం నేర్పిస్తూ అడుగులో అడుగు వేసుకుంటూ మొత్తం విద్యార్థులందరూ కూడా బృందాలుగా దింసా నృత్యం నేర్చుకోవడం జరిగింది. ప్రాంగణం అంతా అది ఒక పెద్ద కోలాహలంగా అయ్యింది.

ఇక మూడవరోజు ఉదయాన్నే 7 గిరిజన గ్రామాల సందర్శనకు నడుచుకొని వెళ్లడం జరిగింది. 1 నుంచి 4 కిలోమీటర్ల ప్రకృతి మధ్యలో నడవడం కొత్త అనుభవం. గిరిజన గ్రామాలు వారి జీవన విధానం గ్రామాల్లో వారికున్న సౌకర్యాలు, గృహంలో ఉన్న వస్తువులు, వ్యవసాయం, అడవి వారు చూపిన ఆదరణ మధుర క్షణాలుగా మిగిలిపోయాయి అని వ్యక్తం చేసారు. అదే సమయంలో గిరిజనుల వెనుకబాటుతనం వారిని కలిసి వేసింది. వ్యవసాయంలో వెనుకబాటుతనం, అటవీ ఫల సాయాల మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం, అక్షరాస్యత తక్కువ దీనికి ప్రధాన కారణంగా కనుగొన్నారు. అత్యంత స్వచ్ఛంగా వారి ఆహ్వానించిన తీరు లో మానవ సంబంధాలు పైన ముద్ర విద్యార్థుల పై పడింది.

చాపరాయి వద్ద వారి ఆనందానికి దానికి ఆకాశమే హద్దులుగా ప్రకృతితో పారవాస్యాన్ని చెందారు. ట్రైబల్ మ్యూజియం వెళ్లడం దింసా నృత్యం చేస్తున్న బృందంతో కలిసి విద్యార్థులందరూ కూడా ధింసా ఆడారు. మ్యూజియంలో గిరిజన జీవనశైలిని ప్రతిబింబించిన ప్రదర్శనశాలలో ఈ సహజత్వాన్ని చూసి అచ్చెరువొందారు.

ఇక నాలుగవ రోజు చివరి రోజు విద్యార్థులు వారి సమస్యలు పరిష్కారానికి, వారి చదువు ఎందుకు అవసరం, సమాజానికి విద్యార్థి నాయకులు, రోటరీ, లైన్స్ వంటి సంస్థల సేవా కార్యక్రమాలు, రాజకీయ పోరాటాలు మొదలైనవి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ యొక్క లక్ష్యాలు, బాలల కోసం చేస్తున్న కృషి, వివిధ కార్యక్రమాలను వివరించటం జరిగింది. అనంతరం వచ్చిన విద్యార్థులు జోన్ వారీగా చర్చించి ఐసి ఆఫ్ విసిసి ఏం చేస్తారు అనే ప్రణాళికను ప్రెజెంట్ చేసారు.

ప్రకృతి ఒడిలో రుచికరమైన భోజనంతో పాటు ఊటీని తలపించే శారదానికేతన్ లో జరిగిన ఈ క్యాంపు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు మంచి పౌరులుగా తయారు చేస్తుంది. శారదా విద్యానికేతన్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. క్యాంపుకి ఆర్థికంగా సంస్థలు మరియు వ్యక్తులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. విసిసి మీద నమ్మకంతో శ్రపిల్లలను పంపించిన తలిదండ్రులకు, వారిని తీసుకుని వచ్చిన ఆర్గనైజర్సు, వాలంటీర్స్‌కి జేజేలు పలుకుతున్నాము.

ఈ కార్యక్రమము విసిసి ఫౌండర్ డా॥ కె.రమాప్రభ అధ్వర్యంలో, జోన్ నాయకులు కొండమ్మ, అప్పారావు, గీతాంజలి, విజయలక్ష్మి, కృష్ణారావు, మణి, లక్ష్మి, అశ్విని వాలంటీర్లు గుణ శంకర్, శశి కుమార్, హరిత, సాయి కుమార్, రష్మిక, జగదీశ్, శ్రావణి, నిఖిల్, సూర్య, తనూజ, అఖిల్, అభి, భరత్, వర్షిని, దీపిక, సుమతి, సంధ్య, హారిక తదితరులు నాయకత్వం వహించారు.

# ఏసీబీ కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వరరావు





ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావును బుధవారం ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. అక్రమాస్తుల వివరాలను వెలికి తీసేందుకు ఏసీపీని తమ కస్టడీకి అప్పగించాలంటూ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై ఏసీబీ కోర్టు సానుకూలంగా స్పందించింది. అయితే, పది రోజుల కస్టడీ కోరగా, మూడు రోజులు మాత్రమే కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ఈ నెల 22న ఏసీపీ ఉమామహేశ్వరరావు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో రూ.3.95 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీపీని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఏసీపీని చంచల్‌గూడ జైలుకు తరలించారు. తాజాగా, జైలు నుంచి ఏసీపీ ఉమామహేశ్వరరావును ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

# భూ దోపిడీలపై సమగ్ర విచారణ జరపాలి

## భూ కబ్జాలకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోను, భోగాపురం చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రధాన ప్రాంతాల్లో 800 ఎకరాలు పేద రైతుల దగ్గర నుంచి అక్రమంగా అసైన్డ్ భూములను దౌర్జన్యంగా రాయించుకున్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఈ భూ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో అక్రమార్కుల భూతంధాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధికార అండతో వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంతమవుతున్నాయి. విశాఖపట్నం అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమేనే మీ అభివృద్ధి అని సూటిగా ప్రశ్నించారు. విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయలు విలువచేసే ఋషికొండ, దబ్బంద, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. రోజు పత్రికల్లో, మీడియాల్లో అనేక కథనాలు వస్తున్నా ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే భూ కబ్జాదారులకు సహకరించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైనే భూ కుంభకోణాల ఆరోపణలు వస్తే వాటిపై విచారణ జరపాల్సిన విశాఖ జిల్లా కలెక్టర్ అలాంటివి జరగలేదని చెప్పడం అన్యాయం. నాడు చంద్రబాబు నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై రెండు సిట్‌లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. తమ అనుయాలను రక్షించుకునేందుకే సిట్ నివేదికలను బహిర్గతం చేయలదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమౌతుందన్నారు.

గతంలో వైసీపీ నేత, మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు ఎన్నికలకు ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని చేసిన వ్యాక్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ వ్యవహారాలపై అనేక అనుమానులు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. గతంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల సాగులో వున్న అసైన్డ్ భూములను లాక్కొని మోసం చేశారు. అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో ఏళ్ళతరబడి విశాఖ నగరం చుట్టు ఉన్న మండలాల్లో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వలేదు. అలాంటిది పేదల సాగులో ఉన్న భూములను దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్న ల్యాండ్ మాఫియాపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి.

ప్రభుత్వం వెంటనే భూ వ్యవహారలపై సమగ్ర విచారణ చేయించాలి. అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ, ప్రజల భూములు కాపాడాలి. లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

# సినిమా



## మీనాక్షి.. సింపుల్ లుక్ లోనే పిచ్చెక్కించేస్తోందిగా..



ఇటీవల కాలంలో తెలుగులో ప్రత్యేక గుర్తింపు పొందిన అందాల తారల్లో మీనాక్షి చౌదరి ఒకరు. ఏ డ్రెస్సులో కనిపించినా, ఈమె కుర్రాళ్ళ హృదయాలను కట్టిపడేస్తుంది. సినిమాల కన్నా సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలతో ఎక్కువగా అభిమానులను సంపాదించుకుంటోంది. మిస్ ఇండియా హర్యానా టైటిల్ గెలుచుకున్న మీనాక్షి, మోడల్‌గా మంచి గుర్తింపు పొందిన తర్వాత 2019లో హిందీ సినిమా "అప్ స్టార్ట్స్" ద్వారా వెండితెరకు పరిచయమైంది. అనంతరం, టాలీవుడ్ వైపు రాగా "ఇచ్చట వాహనములు నిలుపరాదు" సినిమాతో మొదట అడుగు పెట్టింది. రవితేజతో చేసిన "ఖిలాడి"లో నటించి, హిట్ 2 మరియు గుంటూరు కారం వంటి సినిమాలలో మెరిసి ప్రేక్షకుల మనసులు దోచుకుంది. మీనాక్షి తన గ్లామర్ ఫోటోలతో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఆమె నవ్వు, ఫోజులతో కుర్రాళ్ళను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. రీసెంట్‌గా పోస్ట్ చేసిన ఫోటోల్లో పెద్దగా గ్లామర్ చూపించకపోయినా, తన నవ్వుతోనే అందరిని ఆకట్టుకుంది. ఫాలోవర్స్ పాజిటివ్ రియాక్షన్లు ఇస్తూ, ఆమె అందాన్ని ప్రశంసిస్తున్నారు. "నీ లుక్స్ తోనే మైమరచిపోయేలా చేస్తున్నావు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. మీనాక్షి ఎలా కనిపించినా అందమే అంటూ మరికొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి ప్రస్తుతం చాలా బిజీగా ఉంది. "మట్కా" సినిమా తో పాటు "లక్కీ భాస్కర్" సినిమాలో కూడా నటిస్తోంది. విజయ్ "GOAT" సినిమాలో స్పెషల్ పాత్రలో కనిపించనుంది. ముఖ్యంగా GOAT సినిమా భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. అందులో విజయ్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న అమ్మడికి లక్కీ ఛాన్స్ అని చెప్పవచ్చు. ఏమాత్రం క్లిక్కయినా కోలీవుడ్ లో వరుస అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాక, మెగాస్టార్ చిరంజీవి "విశ్వంభర" సినిమాలో కూడా ఒక కీలక పాత్ర చేస్తోంది. ఇప్పటివరకు సాలీడ్ హిట్ అందకపోయినప్పటికి ఏమాత్రం గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తోంది. మొత్తానికి, మీనాక్షి చౌదరి ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా కనిపిస్తోంది. రాబోయే ప్రాజెక్టలలో ఒకటైనా హిట్ అయితే, ఆమె రేంజ్ అమాంతం పెరుగుతుందని చెప్పవచ్చు. ఈ బ్యూటీ కెరీర్‌లో లక్కు ఎలా ఉందో చూడాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే. ఇక త్వరలోనే కొన్ని న్యూ ప్రాజెక్టులపై కూడా క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

## ప్రభాస్‌తో యువ కెరటాలు



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా, హైయెస్ట్ మార్కెట్ ఉన్న హీరోగా ఉన్నాడు. అతనితో సినిమా అంటే నిర్మాతలు కూడా 300 కోట్లకి పైగా బడ్జెట్ పెట్టడానికి రెడీ అయిపోతున్నారు. టాలీవుడ్, బాలీవుడ్ దర్శకులు ప్రభాస్ తో మూవీస్ చేయడం కోసం పోటీ పడుతున్నారు. సరైన కంటెంట్ పడితే వెయ్యి కోట్లు కలెక్ట్ చేయగల సామర్థ్యం టాలీవుడ్ లో కేవలం ప్రభాస్ కి మాత్రమే ఉంది. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ చేసిన కల్కి 2898ఏడీ మూవీ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. జూన్ 27న ఈ చిత్రంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై మొట్టమొదటి పాన్ ఇండియా హీరోగా బాహుబలితో అరుదైన ఘనత సొంతం చేసుకున్న డార్లింగ్ కల్కితో మొట్టమొదటి పాన్ వరల్డ్ హీరోగా మరో గౌరవం దక్కించుకోబోతున్నాడు. ఇంత పెద్ద స్టార్ అయిన కూడా ప్రభాస్ టాలెంటెడ్ యంగ్ దర్శకులకి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించడంలో ముందుంటాడనే అభిప్రాయం అందరిలో నెలకొని ఉంది. రన్ రాజా రన్ మూవీ తర్వాత యంగ్ డైరెక్టర్ సుజీత్‌కి ప్రభాస్ ఛాన్స్ ఇచ్చి ప్రోత్సహించారు. సుజీత్ సాహో మూవీ ప్రభాస్ తో చేశాడు. అయితే సక్సెస్ అందుకోలేకపోయారు. జిల్ మూవీతో దర్శకుడిగా పరిచయం అయిన రాధాకృష్ణకి డార్లింగ్ అవకాశం ఇచ్చాడు. రాధాకృష్ణ ప్రభాస్ కి రాధేశ్యామ్ లాంటి డిజాస్టర్ ఇచ్చాడు. అలాగే రెండు సినిమాల అనుభవం ఉన్న నాగ్ అశ్విన్‌తో ఏకంగా 600 కోట్ల బడ్జెట్‌తో కల్కి చేస్తున్నాడు. గతంలో మాస్, స్టైల్, డాన్ సినిమాలతో సత్తా చాటిన లారెన్స్‌కి ప్రభాస్ రెబల్ తో అవకాశం ఇచ్చాడు. అతను కూడా డార్లింగ్ కి డిజాస్టర్ ఇచ్చారు. రైటర్‌గా ఉన్న కొరటాల శివకి ఛాన్స్ ఇవ్వగా మిర్చితో అతను బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. అలాగే వంశీ పైడిపల్లికి మున్నా సినిమాతో దర్శకుడిగా ప్రభాస్ ఛాన్స్ ఇచ్చాడు. అలాగే ఇప్పుడు సీతారామం మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న హను రాఘవపూడి టాలెంట్ ని ప్రభాస్ గుర్తించాడు. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్ లో అతను చెప్పిన కథ నచ్చడంతో ఒకే చెప్పాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించడానికి సిద్ధమైంది. ఇక మూవీ ఎప్పుడు స్టార్ట్ అవుతుందనేది త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇక సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ విధంగా యువ దర్శకులకు ప్రభాస్ బిగ్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. ఎవరి దగ్గర అయిన టాలెంట్ ఉందని నమ్మితే కచ్చితంగా ప్రభాస్ వారితో సినిమా చేస్తాడు. ఒకవేళ ఫ్లాప్ అయిన వారికి అండగా నిలబడతాడు అనే ప్రచారం ఇండస్ట్రీ వర్గాలలో ఉంది.

## భారతీయుడు 2: ఆ క్యారెక్టర్ చుట్టే అసలు కథ!



కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న "భారతీయుడు 2" సినిమా జూలైలో విడుదలకు సిద్ధంగా ఉంది. అందరి దృష్టి సేనాపతి విశ్వరూపం మీదనే ఉన్నప్పటికీ, కథలో కీలకమైన పాత్రను సిద్దార్థ్ పోషిస్తున్నట్లు కోలీవుడ్ నుండి టాక్ గట్టిగానే వినిపిస్తోంది. కథ ప్రకారం, సేనాపతి విదేశాల్లో ఉన్న సమయంలో భారతదేశంలో అవినీతి రాజకీయాలపై పోరాటం చేస్తున్న ఒక యువకుడిని గురించి తెలుసుకుంటాడు. ధర్మం కోసం సొంత కొడుకునే చంపేసిన సేనాపతి ఈసారి తన కొడుకు వయసున్న మరొక యువకుడిని కాపాడేందుకు రంగంలోకి దిగుతాడట. ఆ యువకుడిని లక్ష్యంగా పెట్టుకున్నారని, ప్రాణాలు పోవచ్చు అనిపించినప్పుడు అతన్ని రక్షించేందుకు వయసు మళ్ళిన సేనాపతి తిరిగి భారతదేశంలో అడుగుపెడతాడు. సేనాపతి ఇండియాలోకి రాగానే ఎదుర్కొనే సవాళ్లు, సమస్యలు రజనీకాంత్ "శివాజీ" తరహాలో వ్యవస్థలో డొల్లతనాన్ని చూపించేలా ఉంటాయట. ఇక దర్శకుడు శంకర్ ఈసారి మరింత ప్రత్యేకంగా సేనాపతి విధించే శిక్షలను డిజైన్ చేశారని సమాచారం. సిద్దార్థ్ ప్రియురాలిగా రకుల్ ప్రీత్ సింగ్ నటించింది. ఈ ఇద్దరి మధ్య డ్యూయెట్ ను రెండో ఆడియో సింగల్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటివరకు ఒక పాట తప్ప ఇంకే ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయని "భారతీయుడు 2" బృందం జూన్ 1న చెన్నైలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి చిరంజీవి, రామ్ చరణ్ స్పెషల్ గెస్టులుగా వస్తారనే ప్రచారం ఉంది. తమిళ సినిమాల్లో బాగా ఆఫర్లు ఉన్నప్పటికీ, తెలుగులో బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న సిద్దార్థ్‌కు "భారతీయుడు 2" మంచి అవకాశం అవుతుందని అందరూ ఆశిస్తున్నారు. మూడో భాగం కూడా ఉంది కాబట్టి సిద్దార్థ్ ఆ సినిమాలో కూడా ఉండొచ్చని సమాచారం. కమల్ హాసన్‌తో కలిసి నటించడం పట్ల సిద్దార్థ్ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. కాజల్ అగర్వాల్ మరో స్పెషల్ పాత్రలో నటిస్తుండగా బ్రహ్మానందం, బాబీ సింహా వంటి ప్రముఖ నటులు కూడా "భారతీయుడు 2"లో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక రామ్ చరణ్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఈ సినిమా థియేటర్లలో విడుదలైన తర్వాత, శంకర్ "గేమ్ ఛేంజర్" మీద పూర్తి ఫోకస్ పెడతారని తెలుస్తోంది. "భారతీయుడు 2"తో శంకర్ మరోసారి తన సత్తా చటాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రోబో తరువాత మళ్ళీ సరైన సక్సెస్ చూడలేదు. భారతీయుడు 2 హిట్టాయితేనే శంకర్ భవిష్యత్తు ప్రాజెక్టులపై అంచనాలు పెరిగే అవకాశం ఉంటుంది.

## కీర్తి సురేష్ కు మరో లక్కీ ఛాన్స్?



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ వరుస సినిమాలతో దూసుకుపోతోంది. గత ఏడాది తెలుగులో దసరా మూవీతో కీర్తి సురేష్ బ్లాక్ బస్టర్ హిట్ అందుతుంది. అలాగే భోళా శంకర్ చిత్రంతో డిజాస్టర్ సొంతం చేసుకుంది. తమిళంలో జయం రవి హీరోగా తెరకెక్కిన సైరన్ చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించి మెప్పించింది. ఈ మూవీ కూడా తమిళంలో హిట్ టాక్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె చేతిలో నాలుగు సినిమాలు వరకు ఉన్నాయి. తమిళ్, మలయాళీ, హిందీ భాషల్లో ఆ చిత్రాలు చేస్తోంది. తెలుగులో ప్రస్తుతం అయితే ఎలాంటి కమిట్మెంట్స్ లేవు. మరల నానికి జోడీగా ఓ మూవీ కోసం సంప్రదిస్తున్నారంట. దాంతో పాటు కొన్ని కథలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. కీర్తి సురేష్ బేబీ జాన్ మూవీ తో బాలీవుడ్‌లోకి తెరంగేట్రం చేస్తోంది. ఈ మూవీ తమిళ్ బ్లాక్ బస్టర్ హిట్ తెరికి రీమేక్ గా తెరకెక్కుతూ ఉండటం విశేషం. బేబీ జాన్ లో వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే కీర్తి సురేష్ గతంలో మహానటి సావిత్రి బయోపిక్ లో నటించింది. మహానటి టైటిల్ తో తెరకెక్కిన ఆ సినిమాకి కీర్తి సురేష్ ఏకంగా ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకుంది. ఇప్పుడు మరో బయోపిక్ కోసం ఆమెను సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. లెజెండరీ క్లాసికల్ సింగర్ ఎం ఎస్ సుబ్బలక్ష్మి జీవిత కథతో తెరకెక్కనున్న మూవీలో కీర్తి నటించబోతున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఎప్పటి నుంచి ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఆమె పాత్ర కి కరెక్ట్‌గా సరిపోయే యాక్టర్ కోసం వేచి చూస్తున్నారు. బాలీవుడ్ హీరోయిన్స్ పేర్లు కూడా వినిపించాయి. అయితే ఫైనల్‌గా కీర్తి సురేష్ దగ్గరకి ఆ ప్రాజెక్ట్ వచ్చి ఆగినట్లు తెలుస్తోంది. ఎంఎస్ సుబ్బలక్ష్మి వీణా విద్వాంసురాలు, గాయనిగా విశేషమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె భారత్ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్న అందుకున్నారు. అలాగే ప్రపంచంలో గొప్ప అవార్డులలో ఒకటైన రామన్ మెగసెసే అందుకున్నారు. మనం ప్రతిరోజు వినే వెంకటేశ్వర సుప్రభాతం ఆమె స్వరం నుంచి వచ్చిందే. ఆమె తమిళంలో సేవాసదనం, సావిత్రి, మీరా సినిమాలలో నటించింది. హిందీలో మళ్ళీ మీరాబాయి మూవీలో నటించి విశేషమైన ప్రశంసలు అందుకుంది. నటిగా కంటే గాయనిగానే ఎంఎస్ సుబ్బలక్ష్మి ప్రపంచ స్థాయి గుర్తింపు సొంతం చేసుకుంది. ఆమె పాత్రలో కీర్తి సురేష్ నటిస్తే మరోసారి నేషనల్ అవార్డు అందుకోవడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది.

## తండేల్.. నాగచైతన్య ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నాడంటే..



అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం చందూ మొండేటి దర్శకత్వంలో తండేల్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాస్ ఈ చిత్రాన్ని 60 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా ఈ చిత్రం రెడీ అవుతోంది. రియల్ లైఫ్ సంఘటనల స్ఫూర్తితో తండేల్ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీలో నాగ చైతన్య రాజు అనే రియల్ లైఫ్ ఫిషర్ మెన్ క్యారెక్టర్ ని చేస్తున్నాడు. అతని లైఫ్ జర్నీగానే ఈ కథ ఉండబోతోంది. ఇదిలా ఉంటే నాగ చైతన్య తాజాగా ఓ ఇంటర్వ్యూలో తండేల్ మూవీ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తన కెరియర్ లో తండేల్ బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా ఉంటుందని పేర్కొన్నాడు. చాలా స్ఫూర్తివంతమైన కథగా తండేల్ ఉండబోతోందని తెలిపారు. ఈ మూవీలో క్యారెక్టర్ లుక్, శ్రీకాకుళం స్లాంగ్ కోసం ఏకంగా ఆరు నెలలు హోమ్ వర్క్ చేశానని అన్నాడు. అలాగే ప్రీప్రొడక్షన్ లో కూడా పాల్గొని ప్రతి విషయాన్ని చాలా క్షుణ్ణంగా అబ్జర్వ్ చేశాను. మత్స్యకారుల జీవితాల గురించి పూర్తిగా తెలుసుకున్నాను. క్యారెక్టరైజేషన్ పెర్ఫెక్షన్ కోసం చాలా ఎఫర్ట్స్ పెట్టాను. తండేల్ మూవీ విషయంలో ప్రతిదీ కరెక్ట్ గా ఉండేలా చూసుకొని ఎంతో ఇష్టంతో చేస్తున్నాను. ఈ కథపై, మూవీపై నాకు చాలా నమ్మకం ఉంది. నా కెరియర్ లో నేను చేస్తోన్న అత్యంత కష్టమైన పాత్ర, అలాగే బెస్ట్ రోల్ తండేల్ మూవీలోనే ఉండబోతోందని ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. నాగ చైతన్య మాటల బట్టి తండేల్ సినిమాపై అతను ఎంత కసిగా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యింది. లుక్స్ పరంగా కూడా నాగ చైతన్య చాలా వేరియేషన్ చూపిస్తున్నారు. ఈ మూవీలో సాయి పల్లవి నాగ చైతన్యకి జోడీగా నటిస్తోంది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. తప్పకుండా సినిమా నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటుందని అప్డేట్స్ ద్వారా అర్ధమవుతుంది. ఇక సినిమాలో యాక్షన్ డోస్ కూడా గట్టిగానే ఉండబోతున్నట్లు టాక్. నాగ చైతన్యకి సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా డిఫరెంట్ సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. చివరగా వచ్చిన థాంక్యూ, కస్టడీ సినిమాలు అంతగా ఆడకపోయినా అతనికి మంచి గుర్తింపు దక్కింది. అయితే వీటి తర్వాత చాలా ఇష్టంతో హార్డ్ వర్క్ చేసి తండేల్ మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రం తన కెరియర్ కి స్ట్రాంగ్ బూస్టింగ్ ఇస్తుందని చైతూ భావిస్తున్నాడు.

# భూ దోపిడీలపై సమగ్ర విచారణ జరపాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖలోను, భోగాపురం చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రధాన ప్రాంతాల్లో 800 ఎకరాలు పేద రైతుల దగ్గర నుంచి అక్రమంగా అసైన్డ్ భూములను దొడ్డిదారిన రాయించుకున్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఈ భూ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో అక్రమార్కుల భూతందాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధికార అండతో వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంత మవుతున్నాయి. విశాఖపట్నం అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమేనే మీ అభివృద్ధి అని సూటిగా ప్రశ్నించారు. విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయలు విలువచేసే ఋషికొండ, దబ్బంద, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. రోజు పత్రికల్లో, మీడియాల్లో అనేక కథనాలు వస్తున్నా ప్రభుత్వ, పేదల భూములను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలే భూ కబ్జాదారులకు సహకరించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైనే భూ కుంభకోణాల ఆరోపణలు వస్తే వాటిపై విచారణ జరపాల్సిన విశాఖ జిల్లా కలెక్టర్ అలాంటివి జరగలేదని చెప్పడం అన్యాయం. నాడు చంద్రబాబు నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై రెండు సిట్‌లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. తమ అనుయాలను రక్షించుకునేందుకే సిట్ నివేదికలను బహిర్గతం చేయలదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమౌతుందన్నారు. గతంలో వైసిపీ నేత, మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు ఎన్నికలకు ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని చేసిన వ్యాక్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ వ్యవహారా లపై అనేక అనుమానులు వ్యక్తం అవుతున్నాయన్నారు. గతంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల సాగులో వున్న అసైన్డ్ భూములను లాక్కొని మోసం చేశారు. అర్బన్ ఎగ్లామిరేషన్ పేరుతో ఏళ్ళతరబడి విశాఖ నగరం చుట్టు ఉన్న మండలాల్లో పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వలేదు. అలాంటిది పేదల సాగులో ఉన్న భూములను దర్జాగా అక్రమాలకు పాల్పడుతున్న ల్యాండ్ మాఫీయాపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోక పోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి.

ప్రభుత్వం వెంటనే భూ వ్యవహారలపై సమగ్ర విచారణ చేయించాలి. అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ, ప్రజల భూములు కాపాడాలి. లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. WDS/29/Air dryer/2024-27

పని పేరు: డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద ఎలక్ట్రిక్/HHP లోకో మోటివ్స్ యొక్క ఎయిర్ డ్రైయర్స్ ఓవర్ హాలింగ్ 3 సంవత్సరాల కాలం నిర్వహించుట.

సుమారు పని విలువ: ₹ 26,96,660.62, బయానా: ₹ 53,900/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-, పూర్తి చేయు కాలం: 36 నెలలు (03 సంవత్సరాలు).

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 21.06.2024న 1500 గంటలు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: ఔత్సహనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (D), విశాఖపట్నం

PR-157/P/24-25


# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్‌లో 148 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ వారి ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎం.బుచ్చిరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు నారయణరావు, రామారావు మరియు పరవాడ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో అచ్యుతాపురం, ఎస్.సి.జెడ్ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 79 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు అచ్యుతాపురం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, మాకవరపాలెం ఎస్సై రామకృష్ణా మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో మాకవరపాలెంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లి నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 49 ద్విచక్ర వాహనాలు, 1 కారును మాకవరపాలెం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఆధ్వర్యంలో ఎస్సై తేజేశ్వరరావు మరియు అనకాపల్లి సబ్ డివిజన్ సిబ్బందితో అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, ఎన్.టీ.ఆర్ కాలనీ లోలి కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలు, అనకాపల్లి రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లలో అనకాపల్లి, నర్సీపట్నం మరియు పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లో అక్రమాల వెల్లువ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో అక్రమాలకు అదుపేలేదు. ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుల అక్రమాలకు అడ్డాగా మారింది. ఉపాధి నిధులు లక్షలాది రూపాయలు దరిమళ్లిస్తూ దుర్వినియోగం చేస్తున్నారు. తమ వెనుకనున్న రాజకీయ నాయకులు అండతో పేట్రేగిపోతున్నారు. ఉపాధి నిధులు తమ అయిన వారి పేరున, కుటుంబ సభ్యులు పేరున, బంధువులు పేరున అక్రమ మస్తర్ల రూపంలో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఆలా అనుకూలమైన వారి పేరిట లక్షల రూపాయలు క్షేత్ర సహాయకులు నొక్కేస్తున్నారు. అధికార యంత్రాంగం సరైన పర్యవేక్షణ లేకపోవడం తో కొంత మంది క్షేత్ర సహాయకుల అక్రమాలకు అడ్డు కట్ట లేకుండా పోతుంది.ఉపాధి క్షేత్ర సహాయకులు అక్రమాలకు అలవాలంగా మారింది. కొంత మంది క్షేత్ర సహాయకులు అక్రమాలు వెలికి తీస్తే వారి అవి నీతి బాగోతం, అడ్డగోలు దోపిడీ, అక్రమ మస్తర్ల బాగోతం బయటపడుతుంది. తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులు ఉపాధి పనులకు వెళ్లకపోయినా రోజు వారి మస్తర్లు వేయడం, తద్వారా ఉపాధి నిధులు దారి మళ్లింపుకు పాల్పడుతున్నారు. పార్వతీపురం మండలంలో కొంతమంది క్షేత్ర సహాయకులు అక్రమాలకు అంతే లేదు. మండలంలో క్షేత్ర సహాయకులు అక్రమాలు బయట పడాలంటే విజిలెన్స్ అధికారులు రంగ ప్రవేశం చేస్తే అక్రమాలు బయటకు వస్తాయని పలువురు కోరుతున్నారు.

# ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడానికి భాగస్వామం చెందిన ఎంజీ ఇండియా మరియు హెచ్ పీసీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థిరమైన సంచారం దిశగా తీసుకున్న చర్యలో భాగంగా, భారతదేశపు ఈవీ ఛార్జింగ్ మౌలికసదుపాయాన్ని మెరుగుపరిచి మరియు సుసంపన్నం చేయడానికి తమ వ్యూహాత్మకమైన భాగస్వామాన్ని ఎంజీ మోటార్ ఇండియా మరియు -హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్. (హెచ్‌పీసీఎల్)లు ప్రకటించాయి. ఈ చర్యలో భాగంగా, ఎంజీ మరియు హెచ్ -ఎల్ లు కలిసి 50kW/60kW DC ఫాస్ట్ ఛార్జర్స్‌ను కీలకమైన ప్రదేశాల్లో అనగా భారతదేశంలో నగరాలు, జాతీయ దారులపై ఏర్పాటు చేస్తాయి. తమ దూర ప్రయాణాలు మరియు ఇంటర్ సిటీ ప్రయాణం చేసే సమయంలో ఈవీ ఛార్జర్స్ ్యతను పెంచడం ద్వారా ఈవీ యూజర్స్ కు సౌకర్యాన్ని కేటాయించడంపై ఈ సహకారం దృష్టి కేంద్రీకరించింది.



2 ఛార్జింగ్ స్టాండర్డ్‌తో అనుకూలంగా అన్ని ఈవీల కోసం ఛార్జర్స్ పబ్లిక్-మోడ్ నెట్ వర్క్ రూపొందించబడింది. ఈ ఛ్లైంగ్ స్టేషన్స్ మైఎంజీ యాప్ పై ఎంజీ కస్టమర్స్‌కు లభిస్తాయి మరియు సమీకృత హెచ్ పీసీఎల్ నెట్ వర్క్ డిస్కవరీ సాధనం రా కూడా తెలుసుకోవచ్చు.

గుప్తా, చీఫ్ గ్రోత్ ఆఫీసర్, ఎంజీ మోటార్ ఇండియా, ఇలా అన్నారు. "ఎలక్ట్రిక్ సంచారానికి విజయవంతంగా పరివర్తన చడానికి కీలకం దృఢమైన ఈవీ పర్యావరణ వ్యవస్థ ఉండాలి. ఈవీ రంగంలో ముందస్తు చర్యగా ఎంజీ శక్తివంతమైన ఈవీ వ్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ముందుంది. బ్యాటరీ రీసైక్లింగ్ & ఎలక్ట్రిక్ వాహనాల యొక్క పూర్తి సుస్థిరత కోసం టరీ రెండవ జీవిత కాల పరిష్కారాలకు అదనంగా మా పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో పాటు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్ యొక్క విస్తృతమైన నెట్ వర్క్ ను తయారు చేయడానికి మేము పని చేస్తున్నాం. కస్టమర్ ఆత్మవిశ్వాసాన్ని ఈవీలలో రుగుపరచడానికి మరియు శక్తివంతం చేయడానికి భారతదేశంలో ఈవీ ఛార్జింగ్ మౌలికసదుపాయాన్ని విస్తరించడానికి హెచ్ ఎల్ తో మా భాగస్వామం మరొక చర్య. దేశంలో ఇప్పటికే ఉన్న మరియు కాబోయే ఈవీ యూజర్స్ మా ఛార్జింగ్ ష్కారాలను సౌకర్యవంతంగా పొందగల రని భారతదేశంలో హెచ్ పీసీఎల్ విస్తృతమైన నెట్ వర్క్ మరియు గణనీయమైన "కి నిర్ధారిస్తుంది."

జ్ దీప్ ఘోష్, చీఫ్ జనరల్ మేనేజర్, హైవే రీటైలింగ్, హెచ్ పీసీఎల్ ఇలా అన్నారు. "హెచ్ పీసీఎల్ కు దేశవ్యాప్తంగా 22000+ డ్రాయల్ స్టేషన్స్ నెట్ వర్క్ ఉంది మరియు కస్టమర్స్ కు పర్యావరణానుకూలమైన ఇంధనం కేటాయించడం ద్వారా భవిష్యత్తుకు కట్టుబడింది. ఇంకా, డిసెంబర్ 2024 నాటికి 5000 ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేసే అవకాశం కలిగి ఉంది. ఎంజీ మోటార్ ఇండియాతో ఈ భాగస్వామం ద్వారా, హెచ్ పీసీఎల్ భారతదేశంవ్యాప్తంగా ఏర్పాటు రబడిన తమ ఛార్జర్స్ వినియోగాన్ని పెంచడానికి ఎంజీ యొక్క వాహనాలను సమన్వయం చేస్తుంది. కస్టమర్ అనుభవాన్ని రుగుపరచడానికి మరియు వివిధ ప్రాంతాలలో ఈవీ ఛార్జింగ్‌లో వ్యూహాత్మకమైన విస్తరణను విస్తరించడానికి హెచ్ పీసీఎల్ వాడకాన్ని విశ్లేషిస్తుంది. ఈ సమన్వయం రాబోయే రోజుల్లో ఈవీల వృద్ధిలో సహాయపడుతుంది."

ఛార్జింగ్ స్టేషన్స్‌ను వినియోగించే కస్టమర్స్ లాయల్టీ రివార్డ్స్, ప్రత్యేకమైన ప్రోత్సాహాలతో కూడా ప్రయోజనం పొందుతారు. రెయు ఎలక్ట్రిక్ సంచారం వాడకాన్ని మరింత ప్రోత్సహిస్తారు. ఈ సహకారం ఆధునిక సుస్థిర సంచార పరిష్కారాలను రెయు రవాణా రంగంలో సానుకూలమైన మార్పును ప్రోత్సహించడానికి ఎంజీ మోటార్ ఇండియా మరియు హెచ్ పీసీఎల్ ఏకీకృత కలను శక్తివంతం చేస్తుంది.

**ఇజీ ఇండియా వారి ఈవీ ప్రయత్నాలు:**

రంగంలో మార్గదర్శకునిగా, మేము మా రెండవ కారు భారతదేశపు పూర్తి ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ SUV - MG ZS EVA ఎదల చేయడానికి ముందు విస్తృతమైన అందుబాటుతో దృఢమైన ఇకో సిస్టంను అభివృద్ధి చేయడానికి మేము దృష్టిద్రీకరించాం.







# జగన్ రెండోసారి సీఎం కావాలంటూ మేయర్ పూజలు



## గుజరాత్ లోని ద్వారకలో శ్రీకృష్ణుడి దర్శనం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ రెండోసారి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు పూజలు కొనసాగిస్తున్నారు. జగన్ కోసం నిన్నటి వరకు విశాఖలోని పలు గ్రామ దేవతల ఆలయాల్లో మొక్కులు తీర్చుకున్న వాళ్ళు కుటుంబ సమేతంగా బుధవారం గుజరాత్ రాష్ట్రంలోని శ్రీకృష్ణ భగవానుడు పాలించిన ద్వారకలోనూ పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా క్షేమంగా ఉండాలని మొక్కుకున్నట్టు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేసిన సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితే ఏపీ మరింత ప్రగతిపథంలో దూసుకుపోతుందని దర్శనాల అనంతరం మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో వైసీపీ భారీ విజయం సాధిస్తుందని, జూన్ 9న విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారం చేసి అక్కడి నుంచే పాలన ప్రారంభిస్తారని స్పష్టం చేశారు.

# బీచ్ లో ఆత్మహత్యకు పాల్పడిన మహిళను కాపాడిన లైఫ్ గార్డ్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం మే 29:- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-2 పరిధిలో ఆర్థిక సమస్యల కారణంగా తన చంటి బిడ్డతో సహా జోడుగుళ్ళపాలెం బీచ్‌లో దూకిన మహిళలను జీవీఎంసీ లైఫ్ గార్డ్ జి.అప్పలరాజు కాపాడారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జోడుగుళ్ళ పాలెంలో బీచ్‌లో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎన్.దుర్గాభవాని, వయసు 27 సంవత్సరాలు గల మహిళ తన పది నెలల చంటి బిడ్డతో సహా బీచ్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంటున్న ఆమెను, నిత్యం నిఘాలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్ రక్షించారని అదనపు కమిషనర్ తెలిపారు.

కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మద్యం సేవించి చాలామంది బీచ్‌లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎటువంటి సమస్యలైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని ఆయన హితవు పలికారు.

# నేడు జోన్ 2 ,3 లోని పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం నగర పరిధిలోని టీఎస్సార్ ప్రాంగణంలోని కొమ్మాది పంపుహౌస్‌కు సంబంధించి పంపుసెట్లు మరమ్మత్తులు కారణంగా జోన్ 2, 3లలో పలు ప్రాంతాలకు మే 30 (గురువారం) తేదీన తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి పత్రికా ప్రకటన ద్వారా బుధవారం తెలియజేశారు.

రెండవ జోన్ పరిధిలోని చినగదిలి, పెదగదిలి, సూర్యతేజ నగర్, గాంధీనగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, హనుమంతవాక, 10వ వార్డు సంబంధించి అన్ని ప్రాంతాలకు, అలాగే 3వ జోన్ పరిధిలో చిన్న వాల్తేర్, పెద్ద వాల్తేర్, ఆదర్శనగర్ ఎంవిపి సెక్టర్ 8, 11 మొదలగు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు.

కావున ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ, జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ వారి తరఫున కోరుచున్నామని, అత్యవసరం అయిన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# దివ్యాంగుల విద్య కొరకు ప్రభుత్వం ప్రత్యేక చూపు



కలకడ: దివ్యాంగుల విద్య కొరకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు మునేంద్రనాయక్ రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ పరిసర ప్రాంతాలలో దివ్యాంగుల పిల్లల కోసం బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల ఇంటికి పరిమితం కాకుండా వారిలో మానసికంగా శారీరకంగా అభివృద్ధిని తీసుకురావాలని ఉద్దేశంతో మన జిల్లా డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, ఐ ఈ కో-ఆర్డినేటర్ జనార్దన్ మరియు మన మండల స్థాయి విద్యా శాఖ అధికారులు మునీంద్ర నాయక్ మరియు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఒక్క దివ్యాంగ పిల్లలను బడిలో ఎన్రోల్మెంట్ చేయుటకు ఇంటింటి సర్వే చేస్తున్న ఐ ఆర్ టి లు ఎం లక్ష్మి నరసమ్మ మరియు సి విశ్వనాథ. ఇందులో భాగంగా చదువుకో దూరంగా ఉన్న దివ్యాంగులను బడిలో చేరిన తర్వాత వారికి ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ పథకాల రాయితీలు సదుపాయాలు మరియు అమలవుతున్న శిక్షణలు తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం ఈనెల 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రతి తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలు గురించి సమాచారం ఐ ఈ ఆర్ టి సిబ్బందికి తెలియజేసి ప్రతి ఒక్క దివ్యాంగ బాలబాలికులు కూడా విద్యను అభ్యసించేందుకు సహకరించగలరని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇప్పటివరకు పాఠశాల నందు ఎన్రోల్మెంట్ జరగని 20 మంది దివ్యాంగు పిల్లల్ని గుర్తించారని వారిని త్వరలో పాఠశాల నందు చేర్చుకుంటారని తెలియజేశారు. అలాగే భవిత కేంద్రాల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.



# ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అందుకు అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 4వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నిర్వహించిన శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభానికి 5 రోజులే గడువు ఉందని, ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన విధి విధానాలపై మార్గనిర్దేశం చేశారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ దశలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియ గురించి, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అక్కడ అనుసరించే విధానాలు, సంప్రదాయాల గురించి సూక్ష్మంగా వివరించాలని చెప్పారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా ఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని, సమయ స్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శక విధానంలో, పూర్తి స్థాయి పర్యవేక్షణలో జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు సమయంలో బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని, ఏమైనా అనుకోని విధంగా సాంకేతిక సమస్యలు వస్తే కంగారు పడొద్దని వారి సహాయం తీసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ , ఇ టి పి బి ఎమ్ ఎస్ లెక్కింపు సమయంలో సంయమనం పాటించాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్ల లెక్కింపులో అనుసరించాల్సిన విధానాలపై, పద్ధతులపై క్షుణ్ణంగా వివరించారు. నివేదికలు తయారీలో, ఫలితాల వెల్లడిలో అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ క్రమంలో అధికారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.


శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో

చాణుక్య చైతన్య వేదిక, విశాఖపట్టణం మరియు రాష్ట్రీయ విప్ర వారధి సంయుక్త ఆధ్వర్యంలో

ఆహ్వానం

చాణుక్య యూత్ ప్రోగ్రాం

2 రోజుల కెరియర్ గైడెన్స్ ఉచిత వర్క్ షాప్

కార్యక్రమం తేది : 1-6-2024 (శనివారం) & 2-6-2024 (ఆది వారం)
సమయం : ఉదయం : 8-00 గం॥ల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు.
స్థలం : శంకర మఠం, ద్వారకానగర్, విశాఖపట్టణం

కార్యక్రమ వివరములు

తేది : 1-6-2024 (శనివారం)

ఉదయం గం॥ 8-00 నుండి గం॥10-00 వరకు - రిజిస్ట్రేషన్ మరియు కాఫీ, ఫలహారం
గం॥10-00 నుండి గం॥10-30 వరకు - జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన అధ్యక్షుని స్వాగత పలుకులు
గం॥10-30 నుండి గం॥1-00 వరకు - వక్తల ప్రసంగాలు
1) శ్రీ శ్రీరంగం శ్రీధర్ — డైరెక్టర్, ప్రోటాన్ క్లాసెస్
2) డా॥ శ్రీనివాస శర్మ పేరి — సైకాలజిస్ట్
3) శ్రీ ఉపద్రష్ట వెంకట రమణ మూర్తి — డైరెక్టర్, PACE కోచింగ్ సెంటర్
మధ్యాహ్నం గం॥ 1-00 నుండి 2-30 వరకు - భోజన విరామం
గం॥ 2-30 నుండి 4-30 వరకు - విద్యార్థుల కార్యక్రమములు
గం॥ 4-30 నుండి 5-00 వరకు - మార్కెటింగ్ వృత్తిలో అవకాశాలు ప్రసంగం
శ్రీ ఎ. భాస్కర రావు — మార్కెటింగ్ వృత్తి నిపుణులు

తేది : 2-6-2024 (ఆదివారం)

ఉదయం గం॥ 8-00 నుండి గం॥9-00 వరకు - కాఫీ, ఫలహారం
గం॥ 9-00 నుండి గం॥10-00 వరకు - విద్యార్థుల స్పందన
గం॥10-00 నుండి గం॥1-00 వరకు - వక్తల ప్రసంగాలు
1) ప్రొఫెసర్ పి. వెంకటరావు — డీన్, ఐ.ఆర్., గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
2) శ్రీ నూకల ఫణి కృష్ణ — Certified Analyst, National Institute of Securities Markets
3) శ్రీ రవి ధర్మాల — Co-Founder & CEO, Elios Technologies Inc.
4) డా॥ ఉపేంద్ర శ్రీనివాస్ — Managing Director, Quantum Speciality Diagnostics
మధ్యాహ్నం గం॥ 1-00 నుండి 2-00 వరకు - భోజన విరామం
గం॥ 2-30 నుండి 3-30 వరకు - విద్యార్థుల కార్యక్రమములు
గం॥ 3-30 నుండి 5-00 వరకు - ముగింపు ఉత్సవం

ముఖ్య అతిథి : ప్రొఫెసర్ శ్రీమతి శాంతమ్మ గారు, Centurion University

విశిష్ట అతిథులు : వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు

కార్యక్రమ అధ్యక్షులు : శ్రీ ఆదిభట్ల భాస్కరరావు
కార్యక్రమ నిర్వహణ : శ్రీ ఉపద్రష్ట శ్రీనివాస విశ్వనాథ శర్మ

sri vasavi process - 9247555372


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
Office : 99487 49799. Arilova : 73825 85777 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676